www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

సోమవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 09, డిసెంబర్ 2024

సంపుటి: 6  సంచిక: 190,  పేజీలు: 12,  వెల: రూ.5/-

1 TELANGANA RISING

ప్రజా పాలన

ప్రజా విజయోత్సవాలు

## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



## తెలంగాణ తల్లి

ప్రారంభకులు :

గౌరవ ముఖ్యమంత్రివర్యులు

శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్ , 2024

సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,

స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
సోమవారం
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి। 09, డిసెంబర్ 2024
సంపుటి: 6 సంచిక: 190, పేజీలు: 12, వెల: రూ.5/-



## అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ప్రశ్నించండి

- మాజీ సీఎం కేసీఆర్
- బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు పిలుపు ఇచ్చిన కేసీఆర్
- యర్రవెల్లి ఫాంహౌస్‌లో జరిగిన సమావేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8:** అధికారం లోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని అయిన ప్రజాసమస్యలు పరిష్కరించే దమ్ము లేక పాలనను గాలికి వదిలేశారని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు, సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఫలాలను ప్రజలకు వివరించాలని ఆయన పార్టీ ఎంఎల్ ఏ, ఎంఎల్ సి లకు సూచించారు.ప్రభుత్వ చేతకాని తనం వల్ల అస్తవ్యస్తంగా మారిన పాలనకు విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు తిరగబడుతున్న నేపథ్యంలో, తెలంగాణను తెచ్చి పదేండ్లు ప్రగతి పథాన నిలిపిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎక్కడికక్కడ ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరులను నిలదీయాలని, అందుకు సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీని వేదికగా చేసుకుని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గొంతు విప్పాలని, పార్టీ ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.





## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విన్యాసాలను వీక్షించిన సీఎం
## రాష్ట్ర మంత్రులు, స్పీకర్స్ ఇతర ప్రజా ప్రతినిధులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8:** హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్‌సాగర్ గగనతలంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (IAF) విన్యాసాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం పలువురు మంత్రులతో కలిసి వీక్షించారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఐఏఎఫ్ కు చెందిన సూర్యకిరణ్ ఎరోబాటిక్ టీమ్ అద్భుతమైన విన్యాసాలను ప్రదర్శించింది.తొమ్మిది జెట్ విమానాలతో నిర్వహించిన విన్యాసాలు సర్వత్రా నగర ప్రజలను అలరించాయి. ట్యాంక్‌బండ్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ విన్యాసాలను వీక్షించగా, ట్యాంక్‌బండ్‌తో పాటు నెక్లెస్ రోడ్డు మార్గం, పరిసర ప్రాంతాల నుంచి అశేష ప్రజానీకం ఈ అద్భుత కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు ,షబ్బీర్ అలీ ,వేం నరేందర్ ,మేయర్ గద్వాల విజయలక్ష్మి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## నేటి నుంచి అసెంబ్లీ

- పలు బిల్లులకు ఆమోదం, కీలక అంశాలపై చర్చ
- అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్న అధికార, ప్రతిపక్షాలు
- కాళేశ్వరం, విద్యుత్ కేంద్రాలు, ధరణి, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై ప్రతిపక్షాన్ని ఇరకాటం పెట్టే వ్యూహంతో అధికార పక్షం
- హైడ్రా, మూసీ కూల్చివేతలు, రుణమాఫీ, గురుకులాల దుస్థితి, లగచర్లపై ప్రభుత్వంపై ఎదురుదాడి వ్యూహంతో ప్రతిపక్షం

**వెలుతురు, హైదరాబాద్,డిసెంబర్ 8:** శాసనసభా, సమావేశాలు సోమవారం ఉ దయం 10:30 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభం రోజునే పలు బిల్లులను స భలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. మరియు పిం ఛన్ చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) ఆ ర్డినెన్సు, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్సు, హైదరాబాదు మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్సు,తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) ఆర్డినెన్సు, తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) ఆర్డినెన్స్‌లను సభలో ప్రవేశపెడుతారు. అలాగే వి ద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక, అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదిక, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ వార్షిక నివేదికలను సంబంధితశాఖల మంత్రులు సభలో ప్రవేశపెడుతారు.

శాసనసభా, శాసనమండలి సమావేశాలు ఈసారి వాడీవేడిగా జరగనున్నాయి. సభలో అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టే వ్యూహంతో ప్రధాన ప్రతిపక్షం, గతంలో అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఎదురుదాడికి పాలకపక్షం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. గత బీ ఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి స్థానంలో కొత్త ఆర్ ఓఆర్ చట్టాన్ని ఇదే సమావేశాలలో తీసుకరాబోతున్నట్టు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించిన తెలిసిందే. కాగా దీంతో పాటు ఇదివరకే ఆర్డి నెన్స్‌తో తీసుకొచ్చిన హైడ్రా బిల్లు ఈ సమావేశాల లో చట్టం కాబోతుంది. అలాగే మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ నామకరణం, గతంలో గవర్నర్ తమిళసై హయాంలో తిరస్కరించిన కొన్ని బిల్లులకు కూడా కొన్ని సవరణలతో ఈ సమావేశాలలో ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం.

### అస్త్రశస్త్రాలతో పాలక,ప్రతిపక్షాలు సిద్ధం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పక్కదారి పట్టిన ధ రణి తప్పిదాలు, విద్యుత్ కేంద్రాలపై ఏర్పాటులో జరిగి న అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీల కుంగుబాటు, ఫోన్ ట్యాపింగ్ తదితర అంశాలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిషన్లపై కూడా ఈ సమావేశాల లో పెట్టాలని పాలకపక్షం భావిస్తుంగా, కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవ డం, పూర్తిస్థాయిలో జరగకపోవడం, మూసీనదిలో అక్రమకట్టడాల కూల్చివేతలు, హైడ్రా చట్టబద్ధతా, అది చేపట్టిన కూల్చివేతలు, గురుకుల విద్యాలయాలలో ఇటీవల జరిగిన ఘటనలు, ఎన్నికల సందర్భంగా ఇచ్చి న ఆరు గ్యారంటీలో పూర్తిస్తాయిలో అమలుకు నోచుకోకపోవడం తదితర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీతకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సమయా త్తం అవుతుంది. ఈ మేరకు పార్టీ ఎ మ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## పదియేండ్ల బీఆర్ఎస్‌ది తుగ్లక్ పాలన
# మాది ప్రజా సంక్షేమ పాలన

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

### సచివాలయంలో మీడియా సమావేశం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8:** బీఆర్ఎస్ పార్టీ చార్జ్ షీట్, తుగ్లక్ పాలనపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన సచివాలయంలోని మీడియా హాల్ లో మాట్లాడారు,పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం, ప్రతిపక్షాల ఫోన్లు టాప్ చేయించడం, డబ్బు మూటలు పట్టుకొచ్చిన వారిని తప్ప ఎవరినీ కలవకపోవడం, ప్రజలు నోరు తెరవకుండా ధర్నా చౌక్ లను ఎత్తేయడం, ఎమ్మెల్యేలను మంత్రులను కలవకపోవడం భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ప్రతివాడికి పార్టీనుంచి పోలీసులనుంచి బెదిరింపులు చేసినవారిది, తుగ్లక్ పాలననా ?చేసింది బిఆర్ ఎస్ పార్టీ కాదా అంటూ ప్రశ్నించారు, తాము అధికారంలోకి వచ్చాక సచివాలయం నుండి ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వానిది తుగ్లక్ పాలననా ప్రజా పాలన నో ప్రజలకు తెలుసన్నారు.

ఎర్రవెల్లిని రాజధానిగా చేసుకుని, ఫాంహౌస్ ను సెక్రటేరియట్ చేసుకుని ఎవరి మాటా వినకుండా ఒక రాష్ట్రాన్ని తన ఇష్టం వచ్చినట్లు పాలించిన వారిది తుగ్లక్ పాలనా కాదా? మోడ్రన్ తుగ్లక్ మాత్రం ప్రజాస్వామ్య భారతదేశంలో ఈ శతాబ్దానికి కేసీఆర్ ఒక్కడే అని మంత్రి విమర్శించారు,

### తుగ్లక్ అంటే ఎవరో మన తరాలకు తెలియదు

తుగ్లక్ అంటే ఎట్లా ఉంటాడని ఒక పెద్దాయన పదేళ్ళపాటు ప్రజలకు సినిమా వేసి మరీ చూపించారు.

పదేండ్లు ప్రజల నెత్తిన టోపీ పెట్టిన అసలు సిసలు తుగ్లక్ మహారాజ కేసీఆర్ టైటిల్ కు ఇప్పుడే కాదు మరో 50 ఏండ్ల వరకు కూడా ఎవరూ పోటీకి రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు,చార్జ్ షీట్ పై స్పందిస్తూ, బీఆర్ఎస్ పదేండ్ల పాలనపై ఏడాది క్రితమే తెలంగాణ ప్రజానీకం వారికి డిస్ చార్జ్ షీట్ ఇచ్చింది. మాజీ మంత్రి హరీష్ రావు కు ఇంకా కూడా జ్ఞానోదయం కాకపోవడం విచారకరం. వారి వాలకం దొంగే దొంగ అన్నట్లుగా ఉంది. పదెండ్ల పాలనలో వందేండ్లకు సరిపడా దోపిడీ చేసినవారే ఇవాళ చార్జ్ షీట్ అంటున్నారని ఎద్దేవా చేశారు,



### రెవెన్యూలో ఏడాది ప్రగతి

ఈ ఏడాది కాలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పలు నిర్ణయాలు తీసుకొని రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. రెవెన్యూ విభాగంలో గణనీయమైన ప్రగతిని సాధించామని మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు,ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకువచ్చాం. వచ్చే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామన్నారు,అలాగే టెర్రాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను తప్పించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వదేశీ సంస్థ ఎన్ ఐ సి కి అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామనీ మంత్రి తెలిపారు,

### ధరణితో అన్నీ సమస్యలే

ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ ప్రజలుముఖ్యంగావ్యవసాయ దారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై సర్వ హక్కులు కోల్పోయారు. భూముల వివరాలను ధరణి పోర్టల్ లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని రైతుల పడ్డ కష్టాలు వర్ణణాతీతమని మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు,

### కాంగ్రెస్ ప్రజా పాలనలో

ఈ పరిస్థితుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటీ తెలిపారు ,ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను పరిష్కరించే అధికారాన్ని మిగతా..5లో



## భక్తజనసంద్రం.. యాదగిరిక్షేత్రం

**భువనగిరి అర్బన్, డిసెంబరు 8 వెలుతురు:** యాదగిరిక్షేత్రం ఆదివారం భక్తజన సంద్రమైంది. వారాంతపు సెలవు దినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధికంగా వాహనాల్లో వచ్చారు. కొండపైన గర్భాలయంలో పంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. సుమారు 43వేల మంది భక్తులు ఇష్టదైవాలను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉభయ క్యూలైన్లల్లో భక్తులు బారులు తీరగా, ప్రత్యేక దర్శనానికి అరగంట, ధర్మదర్శనానికి గంట సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. కాగా, క్యూకాంప్లెక్స్‌లతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవ మండపం, వ్రతమండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాల్లో భక్తులతో సందడి నెలకొంది. ఆలయ ఉత్తర దిశలో భక్తులు ఫొటోలకు దిగేందుకు పోటీపడ్డారు. రద్దీకి తగినట్లు కొండపైకి, కిందికి భక్తులను తరలించేందుకు అధికారులు బస్సులను ఏర్పాటు చేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.63,17,011 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

### శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాతసేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పిన అర్చకులు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయ రీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణపర్వాలు వైభవంగా చేపట్టారు. పాతగుట్ట స్వామి అమ్మవారలకు నిత్యపూజలు నిర్వహించారు. శివాలయంలో పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ద్వారబంధనం చేశారు.

### అయ్యప్ప స్వాములకు ప్రత్యేక దర్శనం

స్వామివారి దర్శనానికి వచ్చే అయ్యప్ప స్వాములకు ఈ నెల 11న (బుధవారం) ప్రత్యేకంగా గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. తొలిసారిగా ప్రవేశపెట్టిన ఈ విధానం ఉదయం 6గంటలకు ప్రారంభమై ప్రదక్షిణ పూర్తి చేసుకున్న స్వాముల కోసం ఉదయం 7 నుంచి 8.45గంటలకు ప్రత్యేక దర్శనంతో పాటు ప్రసాదం అందజేయనున్నట్టు వివరించారు.

## నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- నిజమైన ప్రతిపక్ష పాత్ర కాదు
- బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రజాపాలనపై చార్జ్‌షీట్ వేసేంత నైతికత లేదు
- వందసార్లు తలనరుక్కుంటానన్న కెసిఆర్
- అప్పుడు ఎందుకు చార్జ్‌షీట్ వేయలేదు
- తెలంగాణ అంటే ఇష్టం లేని వారు ఈ కార్యక్రమానికి రారు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 8:** తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు అందరూ రావాలని అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించామని, తెలంగాణపై, తెలంగాణ తల్లిపై ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరూ వస్తారని, తెలంగాణ అంటే ఇష్టం లేని వారు రారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. నిజమైన తెలంగాణవాదులెవరో తెలిసే వేదిక ఇదని ఆయన అన్నారు. ఆదివారం సచివాలయంలో



తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలిం చారు. సభ ప్రాంగణం అంతా క్షుణ్ణంగా పరిశీలించి మంత్రి కోమటిరెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సచివాలయ భద్రతా సిబ్బంది, ఇతర పోలీసు విభాగాలు సమన్వ యంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి చావునోట్లో తలపెట్టి చనిపోతే, కెసిఆర్ మాత్రం ఎలా బయటపడ్డారో ప్రజలకు తెలుసన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ - మల్కాజిగిరి
03
సోమవారం 09, డిసెంబర్ 2024
వెలుతురు

## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల అర్జున్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 08:** గత సెప్టెంబర్ నెల లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుర్కయంజాల్ గ్రామానికి చెందిన గుడ్ల అర్జున్ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా విజయం సాధించి తన చరిస్మాను నిరూపించుకున్నారు ఈ సందర్బంగా అర్జున్ మాట్లాడుతూ ఏ పార్టీలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీలో ఓటింగ్ ద్వారా యువ నాయకులను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు గత 15 సంవత్సరాలగా పార్టీని నమ్ముకొని పని చేస్తున్న తనకు మద్దతు తెలిపి, ఓటు వేసిన యువతి, యువకులందరికి అలాగే తనకు మద్దతుగా ఉండి ప్రోత్సహన్ని అందించిన పార్టీ నాయకులందరికి ధన్యవాదములు తెలియజేసారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేసారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతీ నిరుపేద కుటుంబానికి అందేవిధంగా కృషిచేస్థానని తెలిపారు

## ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజుతో సమావేశమైన ఎస్ హెచ్ ఓ లు


**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 8:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం ఏసీపీ పరిధి స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ ఆదివారం ఏసీపీ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ పరిధిలోని పాలు అంశాలపై చర్చించారు. ఇటీవలి కాలంలో ఏసీపీ పరిధిలో పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే వారికి పోలీసు శాఖ భద్రత కల్పించాలని. పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించాలని ఏసీపీ రాజు ఎస్ హెచ్ ఓ లకు సూచించారు. ఈ సమావేశంలో ఇబ్రహీం పట్నం ఏసీపీ పరిధిలోని యాచారం, మంచాల,ఆదిభట్ల, ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు రాఘువేందర్ రెడ్డి, మధు ,సత్యనారాయణ, నర్సింహారావు లు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 8 వెలుతురు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్



గూడలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాగైతే పనిచేసామో అదేవిధంగా నేడు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం రెట్టింపు ఉత్సాహం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, గజనంద్ శేఖర్, జెల్లా శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న.. మాయాబజార్ చిత్రంలోని సినీ గీతాలు, పద్యాలు

### - మహానటి సావిత్రికి సినీ పాటలతో నివాళి...

**వెలుతురు కాచిగూడ డిసెంబర్ 08:** లాహిరి లాహిరి లాహిరిలో... ఓహో జగమే ఊగేనుగా తుగెనుగా, నీవే నాన న్ను తలచినది... నీవే నా న న్ను పిలిచినది.. వంటి సాహితీ, సం గీత భరితమైన పాటల 50ఏళ్ల క్రి తం విడుదల అయిన మాయాబ జార్ సినిమాలోని కాగా నేటికీ ఆ పాటలు వినిపిస్తూనే ఉంటాయి. ప్రత్యేకించి ఆ చిత్రంలో



నటించిన మహానటి సావిత్రి అహో నా పెళ్ళం ట నీకు నాకు జోడు అంట.. అనే పాటలో చేసిన హావభావ విన్యాసం అపురూపం సావిత్రి 90వ జయంతి సందర్భంగా సుస్వర సుగుణ కళా భారతి సంస్థ రవిమన్యు ఆర్ట్స్ ని ర్వహణలో గానసభలోని కళా లలి త కళా వేదిక పై సావిత్రి నటించిన మాయా బజార్ సినిమాలోని పాట లు గాయనీ గాయకులు మధురం గా ఆలపించారు. సంస్థ అధినేత డాక్టర్ కె.రవిమన్యు వివిధ పాటలు, పద్యాలు ఆలపించి ఆకట్టుకున్నా రు. ఈ సందర్భంగా కళాభిమానీ వెంకటరావు అతిథిగా పాల్గొనగా రవి తాను చిత్రించిన వారి వారి ముఖ చిత్రాలు వ్యాఖ్యన కళాకారి ణి సుధామయి, గాయని రామ లక్ష్మిలకు బహుకరించారు.

## కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్‌పల్లి, డిసెంబర్ 8, వెలుతురు:** ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ రాజీవ్ గాంధీ నగర్ కాలనీ వాసులను కలిసి కార్పొరేటర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, 40 ఫీట్ రోడ్డులో ఉన్న డ్రైనేజీ పనులపై, మంచి నీరు సమస్యలపై కార్పొరేటర్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో పెండింగ్ పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ఏ రకమైన సమస్య తలెత్తినా పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కాలనీలో 90 శాతం పనులు పూర్తి చేసినందుకు కాలనీ వాసులు ఆయన ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల శ్రీనివాస్, భాస్కర్, పోశెట్టి గౌడ్, కాలనీ వాసులు మురళి, ఇంత్యాజ్, రవి, ధనుంజయ, గుడారయ్య, సురేష్, రాము, చంద్రశేఖర్, సతీష్, ఫయ్యాజ్, వెంకటేష్, వినోద్, శ్రీనాథ్ రెడ్డి, బాలాజీ, వెంకటేశ్వర్లు, కృష్ణ, నాగరాజు, అరవింద్, మదర్ వలీ, రఫేఖ్, శ్రీహరి, నగేష్, యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన భాగ్యనగరం...

### - పాల్గొన్న బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి లోక కల్యాణం కోసం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో బొక్క బాల్ రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి కి లోకాన్ని గెలిచిన వీరుడిగా పేరు ఉంది అని,ఆయన దయ అందరి పైన ఉండి,లోకం అంత సుభిక్షంగా ఉండాలి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహిస్తారు అని బొక్క బాల్ రెడ్డి తెలిపారు

భాగ్యనగరంలో ఈసారి కూడా అత్యంత భక్తి ప్రపత్తులతో వేల మంది స్వామి అయ్యప్ప మాల దీక్ష దారులై ఉన్నారు అని వారి నిష్ఠ తో చేసిన పూజల వలన ఈ నగరం శోభతో కళకళలాడుతూ ఉంటుంది అని అన్నారు.



కావ్యా కిషన్ రెడ్డి ప్రతి ఏడాది ఈ పడి పూజ కోసం ఎన్నో జాగ్రతలు తీసుకుంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు



మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్సీ రామచంద్రరావు తో పాటు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

### - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కర్ణన్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8:** ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలు ఉత్సవంలో భాగంగా ఈనెల 7నుంచి 9 వరకు జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్ పీపుల్ ప్లాజా సెక్రటేరియట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉచిత వైద్య శిబిరాలు మొత్తం 21 ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమీషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు, వైద్యాధికారులు ,పారామెడికల్ సిబ్బంది మొత్తం 125 పాల్గొంటున్నారు .అన్ని రకాల మందులు ,అత్యవసర మందులు ఉంచడం జరిగింది ప్రతిరోజు ఉదయం 12 గంటల నుండి కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి ప్రతి ఉచిత వైద్య శిబిరం దగ్గర ఒక 108 అంబులెన్స్ మరియు వైద్య ఆరోగ్యశాఖ హైదరాబాద్ అంబులెన్సు ఉంచడం జరిగింది. ఈ నెల 7, 8 ఆదివారం వరకు ఉచిత వైద్య శిబిరాలను ఆర్.వి. కర్ణన్ ఐఏఎస్ ,కమిషనర్ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ




తెలంగాణ మరియు డాక్టర్ రవీంద్ర నాయక్ , డైరెక్టర్ ప్రజా ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ సందర్శించి సందర్శకులకు అందుకున్న సేవల గురించి, సిబ్బంది, మందుల వివరాలు సమీక్షించి పలు సూచనలు చేశారు .

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ ఇంచార్జ్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్ డాక్టర్ తుకారం డిఎంహెచ్ఓ ఖైరతాబాద్, డాక్టర్ పి చంద్రశేఖర్ ,డిఎంహెచ్ఓ ఎల్బీనగర్ ,డాక్టర్ రఘునందన్ స్వామి, డిఎంహెచ్ఓ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,డాక్టర్ పద్మజ ప్రిన్సిపల్ ఆర్ హెచ్ & డబ్ల్యుటిసి హైదరాబాద్ డాక్టర్ వి రాజశేఖర్, ప్రిన్సిపాల్ రీజినల్ ట్రైనింగ్ సెంటర్ .(ఫిమేల్) హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ , జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ మురళీధర్, డాక్టర్ జయశ్రీ,డాక్టర్ హేమలత మరియు జిల్లా మాస్ మీడియా అధికారి జె రాములు పాల్గొని నిరంతరం వైద్య శిబిరాల పర్యవేక్షణ చేశారు ఈ శిబిరాలలో వైద్య అధికారులు వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది, జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పాలనలో గురుకులాలు అధ్వానం..

### భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 8 వెలుతురు:** కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాలు అధ్వానంగా తయారయ్యాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు అన్నారు. రాష్ట్రంలో దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్యా వ్యవస్థని, విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల రక్షణ కొరకు మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా మేడ్చల్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలను బిఆర్ఎస్వి నాయకులు సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీలోని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పార్టీ కార్యాలయంలోని పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఎన్నో సౌకర్యాలు కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పర్యవేక్షణ లేకపోవడంతో అధ్వానంగా మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న శైలి సరైనది కాదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిర్లక్ష్యాన్ని వీడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు వి.అశ్వంత్ కుమార్, మేడ్చల్ ఇంచార్జ్, దండుగుల అఖిల్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు జిల్లా, స్టేట్ నాయకులు, వరికుప్పల వాసు, ముద్దంగుల ఎల్లేష్ మేడ్చల్ -మల్కాజిగిరి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి

**శంకర్‌పల్లి, డిసెంబర్ 8,వెలుతురు:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అభిషేకాల అనంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్



పాసిక్యూటర్ జ్యోతి మాట్లాడుతూ పురాతనమైన శివాలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వారిని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వప్న మోహన్, ఆలయ అర్చకులు ప్రమోద్, గోపాల్, మాజీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతే మొదటి మెట్టు..

### నియోజకవర్గంలోని ప్రతి ఒక్క యువకునికి లీడర్ అవ్వడానికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటా...

### జహీరాబాద్ పార్లమెంటు సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జహీరాబాద్ నియోజకవర్గ యువ నాయకత్వాన్ని జహీరాబాద్ పార్లమెంటు సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్వీట్స్ తినిపించి పూల మాల శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఆదర్శ నగర్ లోని తన నివాసంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచిన జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోల నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్ష వర్దన్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు వసిం, బబ్లూ నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవర్దన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి. శివ సాయి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు మొయిన్, కార్తీక్, నియోజకవర్గ అన్నీ మండలాల అధ్యక్షులు కోహీర్ ముజామిల్, న్యాల్కల్ కిరణ్ గౌడ్, మొగుడంపల్లి సుభాష్, జహీరాబాద్. సునీల్, ఝరసంఘం రాఘవేంద్ర లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం జరిగినటువంటి ఎన్నికలలో కష్టపడిన నియోజకవర్గ నాయకులను శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతనే మొదటి మెట్టు అని యువత అనుకుంటే ఏదైనా చేయగలుగుతుందని నిజాన్ని ఈ ఎన్నికలు నిదర్శమని అన్నారు. రాహుల్ గాంధీ బూత్ స్థాయిలో ఉన్నటువంటి యువకులను గొప్ప అవకాశంగా ఈ ఎన్నికలు తీసుకువచ్చి లీడర్షిప్ డెవలప్మెంట్ చేయడమే కాకుండా పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని యువకులను ముందుండి నడిపించాలని యువకులే మార్గదర్శక కావాలని సూచించడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క యువకునికి లీడర్ అవ్వడానికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి యువతకు హామీచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం లోని వివిధ మండలాల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ బి నగర్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్‌ను పరామర్శించిన మంత్రి పొన్నం

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 8:** అనారోగ్యం కారణంగా ఎల్ బి నగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎల్ బి నగర్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ ( ఏసిపి) కృష్ణయ్య గౌడ్ ను ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. కాగా ఇటీవల అనారోగ్యానికి గురైన ఎల్ బి నగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మంత్రి ప్రభాకర్ గౌడ్ ఆయన ను పరామర్శించించి ఏసీపీ కృష్ణయ్య గౌడ్ యోగ క్షేమలను తెలుసుకొని, వైద్యులనుంచి ఆయనకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు, ఆయన ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలను తీసుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. ఏసీపీ కృష్ణయ్య గౌడ్ కు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ప్రభాకర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన కు బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ కుటుంబ సభ్యులు మంత్రి ప్రభాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు,

## నేడు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం...

### హాజరుకానున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..




**కూకట్‌పల్లి, డిసెంబర్ 8 వెలుతురు:** నేడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ హాజరుకావాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నవంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ఏర్పాటుకు మొదటి ప్రకటన చేయించుకొని దీక్ష విరమింప చేసిన రోజు నేడు మధ్యాహ్నం 3: 30 నిమిషాలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం తోపాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ హాజరై అనంతరము జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు.

## మహిళా సాధికారికలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

### ఉచిత బస్సు, సబ్సిడీపై వంటగ్యాస్ మహిళా వికాసానికి దోహదపడుతుంది.

### - ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్ వెలుతురు డిసెంబర్ 08:** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలు దేశానికి దిశా దశ నిర్దేశిస్తూ ఆదర్శంగా మారే పరిస్థితి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ 407 , మేడ్చల్ మున్సిపాలిటీలో 177 ఇలా 584 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులతో కలిసి రూ.5 కోట్ల 90 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం దేశంలో





ఎక్కడ లేని విధంగా లక్షలాది మంది మహిళల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలలో భాగంగా సబ్సిడీపై అందిస్తున్న వంట గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ లాంటివి రాష్ట్రంలో గొప్పగా అమలై దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరించే స్థాయికి వచ్చాయన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు మద్దతు ధర సక్రమంగా అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తుందని తెలిపారు.

## జహీరాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చందు సబూనే...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్ష పదవికి పోటీచేసిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు సబూనే అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ మితాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి చందు సబూనే కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ కు, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చేర్మెన్ ఎన్. గిరిధర్ రెడ్డికి, ఎంపీ సురేష్ శెట్కార్ కి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా. ఉజ్వల్ రెడ్డికి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్విర్ లకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

- కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా
- ప్రభుత్వ స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ అయి అనారోగ్యం బారిన పడుతున్న విద్యార్థులు
- విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ విద్యాశాఖకు మంత్రిని నియమించక పోవడం విద్యావ్యవస్థలో అనేక లోపాలకు ఆస్కార ఏర్పడిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో విద్యార్థులను మానసికంగా హింసించి విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలను తెలంగాణలో రద్దు చేయాలిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

విద్యాశాఖకు వెంటనే మంత్రి నియమించి విద్యావ్యవస్థను తెలంగాణలో గాడిన పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు

గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించి వెంటనే శాఖ మంత్రి నియమించి విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలను చక్కదిద్దాలని వారు కోరారు, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థ పైన ప్రభుత్వ విద్యలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పిలుపునివ్వడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

## సంగారెడ్డి జిల్లా విద్యార్థులకు కేంద్రం వరం

### నవోదయ విద్యాలయ ఏర్పాటుకై కేంద్ర కేబినెట్ నిర్ణయం

### టీచింగ్ నాన్ టీచింగ్ విభాగలలో యువతకు ఉద్యోగ అవకాశలు

### జహీరాబాద్ బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్..




**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
గత మెదక్ ఉమ్మడి జిల్లాలో భాగమైన ప్రస్తుత సంగారెడ్డి జిల్లాకు జవహర్ నవోదయ పాఠశాలను కేటాయించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సందర్భాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణ బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్ స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలను తీసుకువచ్చిందన్నారు.

అటువంటి అత్యుత్తమ బోధన సంస్థను సంగారెడ్డి జిల్లాకు కేటాయించడం హర్షణీయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతుంది అనేందుకు ఇదొక నిదర్శనం అన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయడంతో సంగారెడ్డి జిల్లాలోని వందలాదిగ్రామీణ నిరుపేద విద్యార్థులకు మరియు ఇతర విద్యార్థులకు సీబిస్ఈ సిలబస్ లో చదువుకునే అవకాశం కలుగుతుందని అదే విదంగా టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగ అవకాశలు సైతం నిరుద్యోగ యువత కు వచ్చే అవకాశం ఉందని పేరుకొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆలయ ఫౌండేషన్ 47,000/- రూపాయల ఆర్థిక సాయం

### సహాయం చేసిన దాతలకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు...

**గోదావరిఖని, డిసెంబర్ 8,(వెలుతురు):**
క్యా తన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన బోడ శ్రీలేఖ వివాహవానికి స్వచ్ఛంధ సంస్థ ఆర్థిక చేయూతనందించాయి. రామగుండం ప్రాంతానికి చెందిన ఆలయ ఫౌండేషన్ 38000

శ్రీ సీతారామ సేవ సంస్థ 8500 వేల రూపాయల నగదుతో పాటు యాభై కిలోల బియ్యం,నాలుగు పెళ్లి చీరలను ఆడబిడ్డకు అందించారు. ఐత శివకుమార్,హరి రామకృష్ణ పరికిపండ్ల భరత్,గొలివాడ చంద్రకళ, కంది సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం




**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ కవేలి జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు హాజ్రా బేగం కు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ప్రధాన ఉపాధ్యాయురాలు అల్జీవత్ రాణి ఉపాధ్యాయురాలు హాజ్రా బేగం కు, విద్యార్థి మాస్టర్ మహమ్మద్ ముస్తఫా కి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఇన్స్పైర్ సైన్స్ అవార్డును గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయిలో ఎస్ సి ఈ ఆర్ టి కార్యాలయం ద్వారా ఎన్ఐటి వరంగల్ లో జరిగిన విజ్ఞానమేలలో వీరిని జాతీయస్థాయికి ఢిల్లీ పంపడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల వినూతన కార్యక్రమానికి మరియు విజ్ఞానాన్ని విద్య రంగంలో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్, శ్రీనివాస్, అశోక్, ఇలియాజ్ అహ్మద్, అబ్దుల్ హై, మహమ్మద్ రజియోద్దీన్, ఉజ్వల, సంగీత, బాబురావు, సురేఖ పాల్గొన్నారు. అనంతరం అవార్డు గ్రహీత హాజ్రా బేగం, మాస్టర్ మహమ్మద్ ముస్తఫా లను సన్మానించారు.




## మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహమ్మద్ తన్వీర్...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం కుప్పా నగర్ గ్రామంలో ఆదివారం మస్జిద్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ టిజిఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. అనంతరం వారు నూతనంగా మస్జిద్ నిర్మించిన మహమ్మద్ రహీముద్దీన్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో వారితోపాటు ముస్లిం మత పెద్దలు, మాజీ సర్పంచ్ ముల్తాని, ఖేజార్ ఖాన్, మొహమ్మద్ ఎక్బాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్


**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి.అంజయ్య ఆదివారం సాయంత్రం జహీరాబాద్ గ్రంథాలయ్యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల్లోని పుస్తకాలను పరిశీలించి, పాఠకులతో మాట్లాడి కావాల్సిన పుస్తకాల గురించి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని గ్రంథాలయాల్లో మేల్కొన్న సమస్యలను పరిష్కరించి సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాన్నారు. పోటీ పరీక్షలలో గ్రంథాలయాలను యువతి యువకులు వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలలో అన్ని ఉచితంగా లభిస్తాయి కాబట్టి పేద విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పది పూజ

**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని విహారిక కాలనీలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వంచారు.. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి



హరిశంకర్ రెడ్డి హాజరయ్యారు.. ఈ మేరకు ఆయన అయ్యప్ప శరణు ఘోషను ఆచరించారు.. మహా పడి పూజ మహోత్సవం సుంకర చేతన్ స్వామి, జ్ఞాన్ హర్ష స్వామి ఆధ్వర్యంలో కృష్ణారావు గురుస్వామి బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, అశోక్ మరియు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13వ తేదీ నుండి అరుణాచలం ప్రత్యేక బస్సులు

### - డిపో మేనేజర్ నాగభూషణం

**గోదావరిఖని, డిసెంబర్ 8 వెలుతురు:** గోదావరిఖని డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు ఈ మార్గశిర మాసంలో పౌర్ణమి, సందర్భంగా అరుణాచలేశ్వరుని దర్శనానికి,డిసెంబర్ 13 వ,తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు ఏర్పాటు చేయబడినది నాగ భూషణం తెలిపారు. కావున ఈ సదాకాశాన్ని గోదావరిఖని మంతిని, ప్రజలు వినియోగించుకొని మహాశివుని కృపకు పాత్రులవ్వాలని ఆశిస్తున్నాం. ఒక్కరికి చార్జీ 4850 రూపాయలు. ముందస్తు ఆరక్షణ కలదు, సర్వీస్ నెంబరు 69999. మరింత సమాచారం కొరకు 7382847316, 7382847427 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# నల్ల వాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసిన ఖేడ్ ఎమ్మెల్యే

## - డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి


**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులో ఈరోజు ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు సాగు నీటిని విడుదల చేసిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్ల వాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి మరియు ఎడమ కాలవల కు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు మీరు అందించే విధంగా నేను మరియు మా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి మరియు సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశాం అన్నారు గత పాలకులు 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించు కోలేదు అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు యాదవ్ రెడ్డి,గుండు నరేందర్,



గుండు మోహన్,బండారి సాయిలు,శ్యామ్ ముదిరాజ్, జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్లొడ్డి తుకారం, వీర చరి, లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఈగ మోగులయ్య,



జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, నరస గౌడ్,గైనీ హనుమంతు, భూమ్ గోండా,రమేష్,నారాయణ, దేవాదాస్, పండరి, కృష్ణ,తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ, రామ కిషన్, మరియు ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# కేశవ్ మెమోరియల్ కాలేజీలో ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమం


## పూజ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి - బీజేపీ ఎంపీలు, ఎంఎల్ఏలు

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 8:**
ఆదివారం నాడు హైదరాబాద్ లోని నారాయణగూడ కేశవ మెమోరియల్ కాలేజీలో 'అయ్యప్ప మహా పడి పూజ' కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భక్తుల అయ్యప్ప శరణు ఘోష, అయ్యప్ప పడిపూజ, తదనంతరం అయ్యప్ప స్వామి మాలధారులు భజనలతో తో కళాశాల ప్రాంగణం మార్మోగింది. మణికంఠుని నామస్మరణతో రంగురంగుల పూలతో 18 మెట్లను సుందరంగా అలంకరించడం, పడి వెలిగించడం, హరిహరసుతునికి అభిషేకం వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి హైదరాబాద్ జంటనగరాలనుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు తరలివచ్చారు. ఈ పూజ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు ఎంపీ రఘునందన్ రావు,ఈటల రాజేందర్, డీకే అరుణ,బీజేపీ ఎమ్మెల్యేలు శ్రీ పాయల్ శంకర్, ధన్‌పాల్ సూర్యనారాయణ ,రాకేష్ రెడ్డి లతో పాటు పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# విమానయాన భద్రతను కల్పించేందుకు క్వాలిటీ కంట్రోల్ యూనిట్‌ను ప్రారంభించిన సీఐఎస్ఎఫ్

**హైదరాబాద్ పిఐబీ వెలుతురు డిసెంబర్ 08:**
భారత విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానయాన భద్రతను కల్పించేందుకు క్వాలిటీ కంట్రోల్ యూనిట్‌ను ప్రారంభించిన సీఐఎస్ఎఫ్
భారతదేశంలోని 68 విమానాశ్రయాల భద్రతా బాధ్యతను నిర్వర్తిస్తున్న విమానయాన భద్రతా దళం (ఏఎస్‌జీ) కోసం అంతర్గత నాణ్యతా నియంత్రణ యూనిట్ (ఐక్యూసీయూ)ని ఏర్పాటు చేయడం ద్వారా విమానయాన భద్రతను పెంపొందించే దిశగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం మరో కీలకమైన ముందడుగు వేసింది. ప్రపంచ స్థాయి భద్రతా విధానాలు పాటిస్తూ, సాంకేతికతను వినియోగించడంలో ఐక్యూసీయూ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సంస్థ పౌర విమానయాన భద్రతా సంస్థ (బీసీఏఎస్) జారీ చేసిన జాతీయ పౌర విమానయాన భద్రత నాణ్యతా నియంత్రణ కార్యక్రమకం -2024 (ఎన్‌సీఏఎస్‌క్యూసీపీ), విమాన (భద్రత) నియమాలు-2023కి అనుగుణంగా ఉంటుంది.
కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా జులై 22, 2023న ప్రారంభించిన విమానయాన భద్రతా నియంత్రణా కేంద్రం (ఏఎస్‌సీసీ)లో ఐక్యూసీయూ అంతర్భాగంగా ఉంటుంది. ప్రమాద నిర్వహణ కేంద్రం (ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సెంటర్), విమానయాన పరిశోధన, సమాచార కేంద్రం, కేంద్రీకృత సమాచార నియంత్రణ కేంద్రం లాంటి అధునాతన విభాగాలతో భారత విమానాశ్రయాల్లో భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి, భద్రతా వ్యవస్థను మెరుగుపరచడానికి ఐక్యూసీయూతో ఏఎస్‌సీసీ కలసి పని చేస్తుంది. ఈ వ్యవస్థ ప్రాంతీయ అనుసంధాన పథకం (ఉడాన్) ద్వారా విమానాశ్రయాలకు భద్రత అందిస్తుంది.
ధ్రువీకరణ పొందిన విమానయాన భద్రత (ఏవీఎస్ఈసీ) బోధకులు, జాతీయ ఆడిటర్లు, అనుభవజ్ఞులైన సిబ్బందితో కూడిన బృందానికి ఐక్యూసీయూకి సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారి నాయకత్వం వహిస్తారు. వారు పాల్గొనే కార్యకలాపాలు:

**విధానాల ప్రామాణీకరణ:** ప్రామాణిక శిక్షణ, మూల్యాంకన పద్ధతుల ద్వారా అన్ని విమానాశ్రయాల్లో పాటించే భద్రతా విధానాల్లో ఏకరూపతను నిర్ధారించడం.




**సాంకేతిక అభివృద్ధి:** క్షేత్ర స్థాయి ప్రయత్నాలు, అంతర్జాతీయ స్థాయిలో పాటిస్తున్న ఉత్తమ విధానాల ఆధారంగా కొత్త సాంకేతికతల వినియోగాన్ని సూచించడం.

**అంతర్గత తనిఖీలు:** భద్రతా కార్యకలాపాలను అంచనా వేయడానికి, దిద్దుబాటు చర్యలను అమలు చేయడానికి ఐసీఏవో/బీసీఏఎస్ మార్గదర్శకాల ఆధారంగా అంతర్గత తనిఖీలు, ఆడిట్‌లను నిర్వహించడం.

**నాణ్యతా ప్రమాణాల పర్యవేక్షణ:** పర్యవేక్షణ, సమీక్షించడం ద్వారా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకోవడానికి, వాటిని సక్రమంగా అమలు చేసేందుకు, సాంకేతిక ప్రభావాన్ని, నిర్వహణా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు భద్రతా విధివిధానాలను ఆధునికీకరించడం

**అభిప్రాయ విశ్లేషణ:** అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో), బీసీఏఎస్, ఎన్‌సీఏఎస్‌క్యూసీపీ ప్రమాణాలకు అనుగుణంగా లోపాలను గుర్తించి, పనితీరును మెరుగుపరిచేందుకు ఏఎస్‌జీల నుంచి అభిప్రాయాలను సేకరించి, విశ్లేషించడం.

భద్రతా కార్యకలాపాల ప్రభావాన్ని పెంపొందించడానికి, ప్రమాదాలను తగ్గించడానికి, పటిష్టమైన, స్థిరంగా ఉండే విమానయాన భద్రతా వ్యవస్థను నిర్వహించడానికి సీఐఎస్ఎఫ్ కట్టుబడి ఉంది.



# అనసూర్యమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చుక్క గిరి ప్రతినిధుల బృందం

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 8:**
జనగాం జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కావూరి మల్లికార్జున రావు తల్లి కావూరి అనసూర్యమ్మ పెద్ద కర్మ కార్య క్రమం లో పాల్గొన్న చుక్క గిరి ఇతర ముఖ్య ప్రతినిధులు. ఆదివారం హయత్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లిఖార్జునరావు ను చుక్క గిరి ప్రతినిధుల బృందం కలిసి పరామర్శించారు, కాగా డాక్టర్ మల్లిఖార్జునరావు జనగాం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (DMHO) అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు, అనసూర్యమ్మ పెద్దకర్మ హయత్ నగర్ జరిగిన కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పదియేండ్ల బీఆర్ఎస్‌ది తుగ్లక్ పాలన

# మాది ప్రజా సంక్షేమ పాలన

మొదటిపేజీ తరువాయి..

అప్పగించామని మంత్రి చెప్పారు.ఒక్కప్పుడు ధరణీలో ఏ ఎంట్రీ మారినా ఎందుకు మారిందో తెలుసుకోవడానికి ధరణీ వెబ్‌సైట్‌లో కానీ, కాగితాల పైనా కానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదన్నారు,

కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి ధరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతిదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడ్కైనా చూసుకునేలా చేశామనీ చెప్పారు,అప్పటి ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించే వారు. కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే ధరఖాస్తు దారునికి తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ ప్రతి ధరఖాస్తుపై నివేదికను తప్పనిసరి చేశామన్నారు,

### ధరణి దరఖాస్తుల పరిష్కారం

ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 2.46 లక్షల దరఖాస్తుల్లో పెండింగ్ లో ఉండగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు,ఈ ప్రభుత్వంలో ధరణి సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసం ప్రజలలో ఏర్పడడంతో దరఖాస్తుల సంఖ్య పెరుగుతోంది. కొత్తగా 3.16 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన మొత్తం 5.62 లక్షల దరఖాస్తులలో 4.68 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది. అంటే దాదాపు 83% దరఖాస్తులను పరిష్కరించి రైతాంగానికి ఈ ప్రభుత్వం అండగా నిలించిందన్నారు,గత ప్రభుత్వంలో సంవత్సరాలు గడిచినా దరఖాస్తులకు మోక్షం లభించేది కాదు. ఇప్పుడు నెల వ్యవధిలోనే పరిష్కారం లభిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు,

### ధరణి నిర్వహణ బాధ్యత విదేశీ సంస్థ నుంచి స్వదేశీ సంస్థ

అధికారంలోకి రాగానే ధరణి బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ నిర్వహణను 2020 నవంబర్ నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించింది. ఫలితంగా 1 కోటి 56 లక్షల ఎకరాల తెలంగాణ భూముల వివరాలు ఆ విదేశీ సంస్థ చేతిలోకి వెళ్లాయని మంత్రి తెలిపారు,ఈ భూముల నిర్వహణ లోపభూయిష్టంగా ఉండడంతో రైతులు భూ సమస్యలు ఎదుర్కొన్నారు. ధరణి నిర్వహణ బాధ్యతను టెర్రాసిస్ సంస్థ నుంచి తొలగించి గతం కంటే ఏడాదికి రూ. 85 లక్షలు తక్కువ ధరకు కు నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ (ఎన్.ఐ.సి)కి డిసెంబర్ 1వ తేది నుంచి అప్పగించడం జరిగిందని మంత్రి తెలిపారు,

### గ్రామాలలో రెవెన్యూ సేవలు పునరుద్ధరణకు చర్యలు

గత ప్రభుత్వం విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థను పటిష్పరచ డానికి గ్రామాలలో రెవెన్యూ సేవలు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఒకరెవెన్యూఉద్యోగిని నియమించడానికి కార్యాచరణను రూపొందించామన్నారు,

### సిద్ధమైన కొత్త చట్టం

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా నూతన రెవెన్యూ చట్టం – 2024ను వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేశాం. అంతకుముందు ఆగస్టు నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో ప్లవేశపెట్టి విస్తృతంగా చర్చించాం. అదేరోజు సిసిఎల్ఏ వెబ్ సైట్ లో కూడా ముసాయిదా చట్టాన్ని పెట్టడం జరిగిందన్నారు,రైతు సంఘాలు, మేధావులు, ప్రజా ప్రతినిధులతో సాధారణ ప్రజానీకం మరియు రిటైర్డ్ అధికారుల నుంచి స్వీకరించిన సలహాలు, సూచనలతో కొత్త చట్టాన్ని తయారు చేశాం. ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ చేసిన సూచనలు కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు,అలాగే రంగారెడ్డి జిల్లా యాచారం, నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కూడా నిర్వహించడం జరిగింది. పద్దెనిమిది రాష్ట్రాలలో అధ్యయనం చేసి అక్కడ అమలు అవుతున్న మంచి అంశాలను ఈ చట్టంలో పొందు పరచడం జరిగిందన్నారు,తరతరాల భూ సమస్యలకు ముగింపు పలికేలా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా, దేశానికే ఆదర్శంగా ఉండేలా ఒక రోల్ మోడల్ గా 2024 ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకు రాబోతున్నామని మంత్రి తెలిపారు,

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా, ఏమారుమూల ప్రాంతానికి పోయినా ఇందిరమ్మ ఇళ్ళే కనబడతాయి. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, మేం కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతు. మేం గర్వంగా చెబుతున్నాం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెబుతున్నాం.

### ఎన్నికల హామీకి కార్యరూపం

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారుమొదటి విడతలో భాగంగా ఏడాదినియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు,మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని మంత్రి తెలిపారు

### ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. మహిళా పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు,

ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేస్తాం. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం.

ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయి.

గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆవ్యవస్థను రద్దుచేసి లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చు అని చెప్పారు,

### హౌసింగ్ శాఖ పునరుద్ధరణ

పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసింది.ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంది. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు,

### పారదర్శకంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేకం మొబైల్ యాప్‌ను రూపొందించాం.

ఇప్పటికే నాలుగు గ్రామాలు, నాలుగు మునిసిపాలిటీలలోని నాలుగు వార్డుల్లో ప్రయోగాత్మకంగా సర్వే పూర్తి చేశాం.సర్పంచ్ / వార్డు కౌన్సిలర్ నేతృత్వంలో 7 మంది సభ్యులతో ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం అమలు కోసం ప్రతి గ్రామ పంచాయితీ మరియు వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశా మని చెప్పార,ప్రతి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నాం,

గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 34,544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ.305 కోట్లతో పూర్తి చేయడం జరిగింది,గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి ఈ ఇండ్లను పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

## పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్‌ని నిర్మించాలి : సిపిఎం డిమాండ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 8:** రామన్నపేట మండల ఈనెల 15. 16. 17. న. చౌటుప్పల్ లో జరిగే మహాసభలు జయప్రదం కై మండల కేంద్రంలో . సిపిఎం ఇంటింటా




కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు .టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ ,పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ ను నిర్మాణం చేయాలి కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలినీ సుమారు 600 జనాభా కలిగి ఉన్న కాలనీలో నీటి కొరత తీవ్రంగా ఉందని, ఆయన అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం వెంటనే వాటర్ ట్యాంక్ ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఈ కాలనీ వాసులు అందర్నీ కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాలిని కార్యదర్శి అప్పం లింగస్వామి. మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, గాదె నరేందర్, పల్లె సత్యం, బి సత్యం, కుందూరు వెంకటేశ్వర్, బోళ్ళ వెంకన్న, అప్పం సంతోష్, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళతో గుట్ట ఎక్కి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**వెలుతురు న్యూస్ రామన్నపేట డిసెంబర్ 8:**
నల్లగొండ జిల్లాలోని నార్కట్ పల్లి మండలం పరిధిలోని చేర్వుగట్టు గ్రామంలో కొలువుదీరిన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఆదివారం నాడు శివుడి పరమభక్తుడు





రామన్నపేట మండలం, నీర్నెంల గ్రామానికి చెందిన కొయ్యవర బాలకృష్ణ శ్రావణి దంపతులు ఇద్దరూ కలిసి శివుడి పై భక్తి తో కోరికలు కోరగా నెరవేరిన నమ్మకంతో ఆదివారం నాడు దంపతులు గుట్టపైకి మోకాళ్ళ మీద నడుచుకుంటూ పైకి ఎక్కి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుని, అభిషేకం చేసి స్వామి వారికి ప్రత్యేక పూజల నిర్వహించారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న కీచక ప్రిన్సిపాల్

### ప్రిన్సిపాల్‌ని తొలగించినట్లు బహిరంగ ప్రకటన చేయాలి

### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**గోదావరిఖని, డిసెంబర్ 8,(వెలుతురు):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ని వెంటనే తొలగించాలని ఏఐఎస్ఎఫ్,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ఆర్.ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య స్కూల్లో విధులు




నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ విద్యార్థులతో వారి,తల్లి దండ్రులతో,అదే స్కూల్లో విధులు నిర్వహిస్తున్న టువంటి తోటి ఉపాధ్యాయురాలులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రధానోపాధ్యాయుడే చీకటి కోణంకు తెరలేపుతున్నాడని,గతంలో కూడా ప్రిన్సిపల్ పై అనేక ఆరోపణలు వచ్చాయని,చాలా సంఘటనలకు పాల్పడ్డాడని ఈలాంటి నీచమైన కీచక ప్రిన్సిపాల్ ని స్కూల్ నుండి తొలగించకుండా, శ్రీ చైతన్య యాజమాన్యం ప్రిన్సిపాల్ ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రిన్సిపాల్ ని వెంటనే సోమవారం ఉదయం కల్లా తొలగించాలని, తొలగించినట్టు బహిరంగ ప్రకటన చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులతో ,వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, గాజుల వినయ్, వంశీ ,అరవింద్ ,సిద్ధు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ అధ్యక్షునికి ఘన సన్మానం...

**తిమ్మాపూర్ వెలుతురు డిసెంబర్ 08:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్ ను న్యాయవాది,బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి నిర్వహించారు.ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీచేసి మాదిగ జాతికి న్యాయం చేసేలా పోరాడేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పేర్కొన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ పోరాటానికి



కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఊరట కల్పించిందని పేర్కొన్నారు.జాతి ప్రయోజనాల దృష్ట్యా సహకరించిన పార్టీలకు ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.మండల వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్ కమిటీలను బలోపేతం చేసి,ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పలాలకోసం పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ ముఖ్య నాయకులు అలవాల అనిల్, దావు అనిల్, రమేష్, శ్రీనివాస్, తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలి

### - బంజారా సేవాలాల్ ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**
సంగారెడ్డి జిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంతోష్ శ్రీ సేవాలాల్ మారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను సెలవుదినంగా ప్రకటించాలని బంజారా సేవాలాల్ ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో రాజు నాయక్ మాట్లాడుతూ బంజారా సేవాలాల్ సంఘ ముఖ్య నాయకులు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఫిబ్రవరి 15న ఉంది కావున సేవాలాల్ మహారాజ్ జన్మదినం ఫిబ్రవరి 15 తేది నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

భారత దేశంలో బంజారా సమాజం 15 కోట్ల జనాభా ఉన్నందున వారి యొక్క మనోభావాలను గౌరవించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని మహారాజ్ తన జీవితాన్ని ఈ దేశం కోసం హిందూ ధర్మం కోసం త్యాగం చేయడం జరిగింది వారి



పరంపరమే రామ్ రామ్ మహారాజ్ అఖండ బాలు బ్రహ్మచారిగా యావత్ భారతదేశం అంతా తిరుగుతూ బంజారాలను చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మతమార్పిడిలను అరికట్టాలని,బాల్య వివాలను అరికట్టాలని, మూడ నమ్మకాలని వీడాలని రామ్ రావ్ మహారాజ్ తాండకు వెళ్లి సేవాలాల్ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గనిర్దేశంలో నడవాలి తెలిపారన్నారు.

కావున ఈ పార్లమెంట్ సమావేశంలో సేవాలాల్ మహారాజ్ యొక్క సెలవుదినాన్ని బిల్లు ప్రవేశ పెట్టి సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సులదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివన్టి తండా తాజా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, లక్ష్మణ్ చౌహన్, మోహన్ నాయక్, హనుమంతు, సోమ్ లాల్ నాయక్ తదితరుల పాల్గొన్నారు.

## నూతనంగా ఉద్యోగాలు పొందిన గౌడ్ బిడ్డలకు "గోపా" ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఖమ్మం జిల్లా వెలుతురు డిసెంబర్ 08:**
ఆదివారం రోజున ఉ 11 గంటలకు ఖమ్మం జిల్లాలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోప) ఆధ్వర్యంలో జిల్లా లో నూతనముగా గవర్నమెంటు ఉద్యోగం పొందిన గౌడ బిడ్డలకు ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమ



నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా కమిటీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై సభను ఉద్దేశించి. మాట్లాడుతూ ఆర్థికంగా ఎంత ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పటికిని తల్లి తండ్రులు గాని, విద్యార్థులు గాని అవి అవరోధాలుగా భావించకుండా ఉన్న అవకాశాలను, గవర్నమెంట్ హాస్టల్స్ గాని, కమ్యూనిటీ పరంగా అందించే



ఎన్నోరకాల అవకాశాలను అందిపుచ్చుకుని చదువులో రాణించినట్లైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాదించడం ఏ మాత్రం కష్టతరమైన పని కాదు అనే సందేశాత్మక మైన సందేశాన్ని అందించి యువతను ప్రేరేపించడం జరిగినది. ప్రధాన కార్యదర్శి గొడిశాల వెంకట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామక్రిష్ణ గౌడ్,చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ కార్యనిర్వహక కార్యదర్శులు యల్మకంటి మీరయ్య గౌడ్,



గూడేపూరి సాయి వేణు గౌడ్ లు పాల్గొనడం జరిగింది. జిల్లాకు చెందిన మాజీ ఎం ఎల్ సి బాలసాని లక్ష్మినారాయణ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి మధు గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షురాలు తిరుపతమ్మ గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి సింగం జనార్దన్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు హాజరై నూతనంగా ఉద్యోగాలు పొందిన వారినే కాకుండా నిరుద్యోగులకు కూడా ఎన్నోరకాల అవకాశాలను సూచనలు సలహాలు సూచించడం జరిగినది.

## మేము చేసే అభివృద్ధే ఆరోపణలు చేసే వారికి సమాధానం

### 38వ డివిజన్,లో3 కోట్ల 76 లక్షలతో నాల పనులన పరిశీలించిన, ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**గోదావరిఖని, డిసెంబర్ 8,(వెలుతురు):**
రామగుండం కార్పొరేషన్ లో,ఇంద్రనగర్ 38 వ డివిజన్ లో, డి యు ఎఫ్ ఐ డి సి, 3 కోట్ల 76 లక్షల రూపాయలతో నాల పనులను, ప్రారంభించడం జరిగిందని, అభివృద్ధి పనులను ఆదివారం,ఎమ్మెల్యే మక్కన్ సింగ్,. పైలట్ ప్రాజెక్టు గా 900 వందల మీటర్ల మేజర్ నాల పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న 38 వ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు గా మేజర్ నాల పనులు జరుగుతున్నా తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో మార్పు మొదలైందని దాదాపు 25 సంవత్సరాలుగా ఈ పరిశ్రామిక ప్రాంతంలో ప్రజల మధ్యలోనే ఉన్నట్టు గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధిని నోచుకోలేదని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేక చెత్తచెదరం కురుకుపోయి చెడు వ్యర్థాలతో దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యేవారని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం వెడల్పు లైటింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం



చేయలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు 500 కోట్ల రూపాయలు మంజూరు కాగా 200 వందల 80 కోట్ల వ్యాయామంతో టెండర్లు పూర్తయ్యాయి పనులు ప్రారంభమయ్యాన్ని తెలిపారు. మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేస్తామన్నారు.

ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా అద్భుతంగా నియోజక వర్గానికి పూర్వ వైభవంతో పాటు ఈ ప్రాంతంలో అనేక సదుపాయాలు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి దేంగా పనిచేస్తున్న మాకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధిపై దృష్టి సరిస్తూ ముందుకు వెళ్తున్నామని ఆరోపణలు చేసే వారికి మేం చేస్తున్న అభివృద్ధి సమాధానం అంటూ పేర్కొన్నారు.

రామగుండం ప్రజలు ఎన్నికల ముందు ఏదైతే మార్పు కావాలని కోరుకున్నారో ఆ మార్పును యేడాది పాలనలోనే సాదించుకున్నాం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో నాకు సహకారాన్ని అందిస్తున్న నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అదేవిధంగా నా వెంట నడుస్తూ నాకు చేదోడువాదోడుగా ఉంటున్ననాకార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి ప్రజలు ఇచ్చిన, ప్రజలు మెచ్చిన పాలనను అందించడంలో శక్తి వంచన లేకుండా మీలో ఒక్కడిగా కలిసి రామగుండానికి పూర్వవైభవం తీసుకురావాడినికి మనం అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం.


25 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని అనేక కార్యక్రమాలు మనం గెలిచిన 6 నెలల్లో చేసి మార్పును రామగుండం ప్రజలకు చూపించిన ఘనత మీ అందరిదీ అని అన్నారు. కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### పూలే అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

### పూలే, అంబేడ్కర్ జ్ఞానమాలలో, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, బి, రాజయ్య,


**గోదావరిఖని, డిసెంబర్ 8,(వెలుతురు):**
ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం,ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ,బి ,రాజయ్య,, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్ ఆర్నకొండ వెంకటేశ్వర్లు అన్నారు, ప్రపంచానికే దిశా నిర్దేశం చేసిన గొప్ప భారత రాజ్యాంగం అందించిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనను స్వీకరించిన బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకున్నారన్నారు,సీనియర్ ఐఏఎస్ అధికారి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధుల దిశా నిర్దేశంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట ప్రతి వారం పూలే అంబేద్కర్ జ్ఞాన మాల నిర్వహించడం గొప్ప విషయం అన్నారు, దళిత అనగారిన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా చైతన్యవంతులు కావడం కోసం పూలే అంబేడ్కర్ జ్ఞానమాల ఉపయోగపడు తుందన్నారు, కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, నువ్వు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాళ్ల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ



చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి, జిల్లా కో,కన్వీనర్లు, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, పెరిక రవి, ఏఐటీయూసీ నాయకులు ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపల్లి రవికుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈదునూరి రాజేశ్వర్,, ఎండి నవాబ్, రామగిరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకొన్న జహీరాబాద్ పోలీసులు...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గత సంవత్సరం నుండి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని చెట్టు కింద ఒక వృద్ధ మహిళా జీవనం కొనసాగిస్తున్నదని సంబదిత వృద్ధ మహిళ యొక్క వివరాలు సేకరించాలని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జహీరాబాద్ టౌన్ ఎస్ఐ ఎం కాశీ





నాథ్ కు సమాచారం అందించారు. దింతో స్థానిక ఎస్ ఐ కాశీ నాథ్ వెంటనే స్పందించి వృద్ధురాలి వద్దకు తమ సిబ్బందిని పంపించి వివరాలు సేకరించారు. వృద్ధురాలి తెలిపిన వివరాల ప్రకారం... మహిళ మరాఠీ భాషలో తన పేరు మంజు తాయి అని, ఆమె మహారాష్ట్రలోని పండరిపూర్ ప్రాంతానికి చెందినదిగా ఆమె కుటుంబీకులే ఆమెను ఆమె దగ్గర ఉన్న ఆస్తిని మొత్తం తీసుకొని వదిలేసినట్టుగా చెబుతూ కుటుంబ వివరాలు పూర్తిగా తెలుపుటకు నిరాకరించడం జరిగింది.

దింతో ఎస్ ఐ కాశీ నాథ్ ఆ వృద్ధ మహిళ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పడుతున్న ఇబ్బందిని దృష్టి లో ఉంచుకొని శనివారం రోజున ఆ వృద్ధ మహిళను తమ పోలీసు ఏస్కార్ట్‌తో హైద్రాబాద్‌లోని అమ్మానాన్న అనాధశ్రమానికి తరలించడం జరిగింది. సకాలంలో స్పందించి వృద్ధురాలిని రక్షించిన జహీరాబాద్ పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com